## వీధి కుక్కల దాడిలో గొర్రెలు మృతి



వీధి కుక్కల దాడిలో మృతి చెందిన గొర్రెలు

భిక్కనూరు, మే 7 : మండలంలోని జంగంపల్లి గ్రామంలో బుధవారం వేకువ జాన వీధి కుక్కలు గొర్రెల మందపై దాడి చేయాగా 11 గొర్రెలు మృతి చెందాయి. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని జంగంపల్లిలో దొడ్లె నవీన్‌కు చెందిన గొర్రెల మందపై వీధి కుక్కలు దాడి చేయడంతో గొర్రెలు అక్కడికక్కడికే మృతి చెందాయి. వాటి విలువ లక్ష రూపాయలు ఉంటుందని తెలిపారు.

## విద్యుత్‌షాక్‌తో మేకలు మృతి

ఎల్లారెడ్డి రూరల్, మే 7 : మేతకని వెళ్లిన మేకలు విద్యుత్‌షాక్‌తో మృతి చెందిన ఘటన శివ్వాపూర్ గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. శివ్వాపూర్‌లోని చింతల శివరాములుకు చెందిన మేకలు బుధవారం గ్రామ శివారులోని చిన్న దుర్గయ్య పొలం సమీపంలో మేత మేస్తుండగా దగ్గరలో ఉన్న ట్రాన్స్‌ఫార్మార్ ఎర్తపాయింట్‌కు షాక్ రావడంతో రెండు మేకలు అక్కడికక్కడే మృతి చెందాయి. విద్యుత్ షాక్‌తో మృతిచెందిన మేకల విలువ 30 వేల రూపాయల వరకు ఉంటుందని, సంబంధిత అధికారులు తనకు న్యాయం చేయాలని బాధితుడు కోరాడు.

## పోల్కంపేటలో గేదె..

లింగంపేట, మే 7 : లింగంపేట మండలం పోల్కంపేటలోని జోగయల మహేశ్ గౌడ్‌కు చెందిన పాడి గేదె విద్యుత్ షాక్ తగిలి మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. మహేశ్‌గౌడ్‌కు చెందిన గేదె బుధవారం ఉదయం గ్రామ శివారులోని వ్యవసాయ పొలంలో మేత మేస్తున్నది. అదే సమయంలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌కు ఉన్న వైర్‌కు విద్యుత్ సరఫరా కావడంతో గేదెకు షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. కరెంట్ షాక్‌తో మృతి చెందిన గేదె గర్భం దాల్చి ఉన్నట్లు తెలిపారు. విద్యుత్ షాక్‌తో గేదె మృతి చెందిన విషయాన్ని స్థానిక విద్యుత్ శాఖ అధికారుల దృష్టికి తీసుకువెళ్లగా ఏఎల్ఎం రాజు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. మృతి చెందిన గేదె విలువ సుమారు 70 వేల రూపాయల వరకు ఉంటుందని బాధితుడు తెలిపారు. విద్యుత్ శాఖ అధికారులు స్పందించి ఆదుకోవాలని బాధితుడు కోరుతున్నాడు.

## అర్హులకే ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలి



మాట్లాడుతున్న పోచారం శ్రీనివాసరెడ్డి

బాన్సువాడ, మే 7 : అర్హులైన వారికే ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని రాష్ట్ర వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాల్‌రాజ్ అన్నారు. బాన్సువాడలోని పోచారం స్వగృహంలో సబ్ కలెక్టర్ కిరణ్మయి ఆధ్వర్యంలో పంచాయతీ రాజ్, మున్సిపాలిటీ, రెవెన్యూ శాఖల అధికారులు. బాన్సువాడ, బీర్కూర్ , నస్రుల్లాబాద్ మండలాల ఇందిరమ్మ ఇండ్ల గ్రామ కమిటీల సభ్యుల సమక్షంలో బుధవారం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక అంశంపై సమీక్షించారు. ఈ సందర్భంగా పోచారం మాట్లాడారు. రాజకీయాలు, కులాలు, మతాలకు అతీతంగా పేదలకు మాత్రమే ఇందిరమ్మ ఇండ్లను ఎంపిక చేయాలని సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీలత, వరప్రసాద్, మున్సిపల్ కమిషనర్ శ్రీహరి రాజు, మున్సిపల్ మాజీ చైర్మన్ గంగాధర్, సొసైటీ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, అంజిరెడ్డి, సురేశ్ గుప్తా, శ్రీధర్, గురువినయ్‌కుమార్, ఆయా గ్రామాల నాయకులు ఉన్నారు.

## బస్తీ దవాఖాన తనిఖీ

బాన్సువాడ, మే 7 : పట్టణంలోని పాత బాన్సువాడలో చావిడి వద్ద ఉన్న బస్తీదవాఖానను డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ విద్య, డాక్టర్ సమీ ఉల్లా బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సిబ్బందికి దవాఖాన సేవలు మెరుగుపర్చే విషయాలను వివరించారు. వారి వెంట సీహెచ్‌వో దయానంద్, జిల్లా ప్రోగ్రాం అధికారిణి పద్మజ, జిల్లా క్వాలిటీ మేనేజర్ జహీరాబేగం తదితరులు ఉన్నారు.

# ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచాలి

**కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్**



అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్

కామారెడ్డి, మే 7 : అధికారులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించాలని కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ అన్నారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో పౌరసరఫరాలు, వ్యవసాయం, గ్రామీణాభివృద్ధి, మార్కెటింగ్ అధికారులతో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. అకాల వర్షాలతో ధాన్యం తడిసిపోకుండా టార్పాలిన్లు కొనుగోలు కేంద్రాల్లో అందుబాటులో ఉంచాలని సూచించారు. జిల్లాలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించాలని చెప్పారు. జిల్లాలో గతేది కన్నా ఇప్పటి వరకు 134 శాతం ఎక్కువగా కొనుగోళ్లు చేసినట్లు తెలిపారు. జిల్లాలో 446 కొనుగోలు కేంద్రాల్లో ఇప్పటి వరకు 35,161 రైతుల నుంచి 2,57,449.704 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు తెలిపారు. ఇందులో దొడ్డు రకం ధాన్యం 1,07,343.600 మెట్రిక్ టన్నులు, సన్నరకం 1,50,106.104 మెట్రిక్ టన్నులు కొనుగోలు చేసినట్లు వివరించారు. ఇప్పటి వరకు 597.28 కోట్ల రూపాయలు రైతులకు చెల్లించినట్లు తెలిపారు. జిల్లాలో అవసరమైన గన్నీ సంచులు అందుబాటులో ఉంచాలని సూచించారు. ఎక్కువ కాంటాలు, ఎక్కువ మంది హమాలీలను ఏర్పాటు చేసి త్వరగా కొనుగోళ్లను పూర్తి చేయాలని చెప్పారు. సమావేశంలో ఆర్డీవో వీణ, పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ రాజేందర్, జిల్లా పౌరసరఫరాల అధికారి మల్లికార్జున్ బాబు, జిల్లా సహకార అధికారి రామ్మోహన్, జిల్లా వ్యవసాయ అధికారి తిరుమల ప్రసాద్, జిల్లా మార్కెటింగ్ అధికారిణి రమ్య, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, జిల్లా ప్రాజెక్టు మేనేజర్ రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

**మైనార్టీ గురుకుల విద్యార్థులను సన్మానించిన కలెక్టర్**

జిల్లాలో మైనార్టీ గురుకుల విద్యార్థులు ఇటీవల ప్రకటించిన పదో తరగతి, ఇంటర్మీడియెట్ ఫలితాల్లో ప్రతిభ చూపడంతో వారిని కలెక్టర్ చాంబర్‌లో బుధవారం కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ సన్మానించారు. విద్యార్థులు సాధించిన ఉత్తమ విజయాలతో స్ఫూర్తి పొంది ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి దయానంద్, ఆర్ఎల్‌సీ కిరణ్‌గౌడ్, ప్రిన్సిపాళ్లు ఇంతియాజ్ అలీ, వెంకటరాములు, ధనలక్ష్మి, అధ్యాపకులు పాల్గొన్నారు.

## ధాన్యాన్ని త్వరగా తూకం వేయాలి



కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న జిల్లా పౌరసరఫరాల అధికారి మాల్లికార్జున్ బాబు, ఆర్డీవో వీణ

బీబీపేట్, మే 7 : అకాల వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యాన్ని త్వరగా తూకం వేసి మిల్లులకు తరలించాలని జిల్లా పౌరసరఫరాల అధికారి మాల్లికార్జున్ బాబు, ఆర్డీవో వీణ అన్నారు. బుధవారం బీబీపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కొనుగోళ్లు, రైతుల వివరాలు, కేంద్రాల్లో వసతుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ సత్యనారాయణ, ఆర్ఐ రాము, సీఈవో నర్సాగౌడ్, జిల్లా పౌరసరపరాల శాఖ అధికారులు, సొసైటీ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

**ధాన్యం పరిశీలన**

నిజాంసాగర్, మే 7 : మహ్మద్‌నగర్ మండలం నర్వ గ్రామంలోని కొనుగోలు కేంద్రంలో ధాన్యాన్ని తహసీల్దార్ సవాయి సింగ్ బుధవారం పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ.. కొనుగోలు కేంద్రంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా చూడాలని నిర్వాహకులకు సూచించారు.

## నష్టపరిహారం చెల్లించాలి

రాజంపేట్, మే 7 : వడగండ్ల వాన కారణంగా నష్టపోయిన పంటలకు ప్రభుత్వం పరిహారం చెల్లించాలని కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణరెడ్డి అన్నారు. రాజంపేట మండలంలోని తలమడ్ల గ్రామంలో కల్లాల్లో తడిసిన వడ్లను బుధవారం పరిశీలించారు. బీజేపీ మండల అధ్యక్షుడు సంపత్ రెడ్డి, నాయకులు గంగారెడ్డి, బాలు, రాంరెడ్డి, యశ్వంత్, నర్సింహులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

బీబీపేట్/ఎల్లారెడ్డి రూరల్, మే 7 : బీబీపేట, దోమకొండ మండలంలోని రైతులు రైతు వేదికల్లో ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని అవగాహన కల్పిస్తున్నట్లు ఏవోలు నరేందర్, మణిదీపిక బుధవారం తెలిపారు. బీబీపేట మండలంలోని మాందాపూర్ రైతువేదికలో ఏఈవో రాజేశ్ ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేశారు. ఈ సందర్భంగా ఏవోలు మాట్లాడుతూ... ఆధార్‌తో దేశంలోని ప్రతి పౌరుడికి గుర్తింపు ఇచ్చినట్లుగానే ఫార్మర్ రిజిస్ట్రేషన్ ప్రక్రియతో ప్రతి రైతుకూ 11 అంకెల విశిష్ట సంఖ్యను కేటాయించాలని కేంద్రం అనుసంధానంతో ఈ ప్రక్రియను వ్యవసాయ శాఖ ప్రారంభించినట్లు తెలిపారు. రైతుందరూ ఆధార్ కార్డుకు లాంక్ ఉన్న మొబైల్ నంబర్, ఆధార్ కార్డు, పట్టాపాసుపుస్తకం తీసుకొని ఏఈవోలను సంప్రదించాలన్నారు. ప్రతి రైతు తప్పనిసరిగా 'ఫార్మర్ ఐడీ' రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని వ్యవసాయ విస్తరణాధికారి ముఖీద్ సూచించారు. ఎల్లారెడ్డి మండలం మౌలాన్‌ఖేడ్ గ్రామంలో బుధవారం ఆయన ఫార్మర్‌ఐడీ రిజిస్ట్రేషన్‌ను చేశారు.

## ఫాంపాండ్స్‌తో ప్రయోజనాలు



ముస్తాపూర్ గ్రామంలో చేపడుతున్న ఉపాధి పనులను పరిశీలిస్తున్న ఎంపీడీవో

లింగంపేట, మే 7 : బోరుబావులు ఉన్న ప్రతి రైతు ఫాంపాండ్స్ తవ్వించుకోవాలని ఎంపీడీవో నరేశ్ సూచించారు. మండలంలోని ముస్తాపూర్, లింగంపల్లి గ్రామాల్లో చేపడుతున్న ఉపాధి పనులను ఎంపీడీవో నరేశ్ బుధవారం పరిశీలించారు. భూగర్భ జలాల పరిరక్షణ కోసం రైతులు పొలాల వద్ద ఫాంపాండ్స్ తవ్వించుకోవడంతో బోరు బావుల్లో నీరు అడుగంటి పోకుండా ఉంటుందన్నారు. వర్షం నీరు వృథాగా పోకుండా అడ్డుకట్ట వేయవచ్చని చెప్పారు. ఈ సందర్భంగా కూలీల హాజరు మస్టర్లను పరిశీలించారు. కూలీలు కొలతల ప్రకారం పనులు చేపట్టాలని సూచించారు. అనంతరం నర్సరీని పరిశీలించారు. మొక్కలు వాడి పోకుండా చర్యలు తీసుకోవాలని నిర్వాహకులకు సూచించారు. ఆయన వెంట ఉపాధి హామీ పథకం క్షేత్ర సహాయకుడితోపాటు కూలీలు ఉన్నారు.

# విద్యుత్ ప్రమాదాల నివారణపై అవగాహన




మాట్లాడుతున్న క్వాలిటీ కంట్రోల్ సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్రీనివాస్

ఎల్లారెడ్డి రూరల్, మే 7 : విధులు నిర్వర్తిస్తున్న సమయంలో విద్యుత్ సిబ్బంది ఎర్తరాడ్లు, గ్లౌజులను ఉపయోగించి విద్యుత్ ప్రమాదాలను నివారించాలని క్వాలిటీ కంట్రోల్ సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్రీనివాస్ సూచించారు. ఎల్లారెడ్డిలోని వీకేవీ ఫంక్షన్ హాల్‌లో టీజీఎన్‌పీడీసీఎల్ ఎల్లారెడ్డి డివిజన్ విద్యుత్ భద్రతా వారోత్సవాలను బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యుత్ ప్రమాదాల నివారణకు పలు విషయాలను సిబ్బందికి వివరించారు. రైతులకు నాణ్యమైన సర్వీస్ వైర్, ప్లాస్టిక్ స్టార్టర్ డబ్బాలను ఉపయోగించేలా అవగాహన కల్పించాలన్నారు. ఏవైనా విద్యుత్ సమస్యలు వచ్చినప్పుడూ సొంతంగా రిపేర్లు చేసుకోకుండా విద్యుత్ సిబ్బందిని సంప్రదించాలన్నారు. తోటి విద్యుత్ సిబ్బంది అడిగితే తప్ప ఇతరులకు ఎల్సీలు ఇవ్వకూడదన్నారు. అనంతరం డాక్టర్ మాట్లాడుతూ.. విద్యుత్ షాక్ తగిలితే ప్రాథమిక చికిత్స సీపీఆర్ ఎలా చేయాలో సిబ్బందికి చూయించారు. కార్యక్రమంలో డీఈఈ విజయసారథి, డివిజన్ పరిధిలోని ఏడీఈలు, ఏఈలు, సబ్ ఇంజినీర్లు, విద్యుత్ సిబ్బంది, సబ్ స్టేషన్ ఆపరేటర్లు, విద్యుత్ వినియోగదారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య ఉప కేంద్రం తనిఖీ



సిబ్బందితో మాట్లాడుతున్న మెడికల్ ఆఫీసర్

రామారెడ్డి, ఏప్రిల్ 7 : మండలంలోని ఉప్పల్‌వాయి గ్రామంలో ఉన్న ఆరోగ్య ఉప కేంద్రాన్ని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సురేశ్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశాడు. గర్భిణుల నమోదు వందశాతం ఉండాలని సిహెచ్‌వో డాక్టర్ రమ్యశ్రీ, వైద్య సిబ్బందికి సూచించాడు. బీపీ, షుగర్ వ్యాధి గ్రస్తుల స్క్రీనింగ్ చేయాలని అన్నారు. సకాలంలో పిల్లలకు వందశాతం టీకాలు వేయాలన్నారు. గ్రామస్థాయిలో ఉన్న క్యాన్సర్ వ్యాధిగ్రస్తుల సర్వేను సకాలంలో పూర్తి చేయాలని సిబ్బందికి సూచించారు. ఆయన వెంట హెచ్‌ఈ భీమ్, సూపర్ వైజర్ జానకీ, ఏఎన్ఎం చంద్రకళ తదితరులు ఉన్నారు.

# రికార్డులు క్షుణ్ణంగా పరిశీలించాలి

**అదనపు కలెక్టర్ విక్టర్**



మెంగారంలో రికార్డులు పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ విక్టర్

లింగంపేట, మే 7 : భూ భారతి రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన ఫిర్యాదులకు సంబంధించిన రికార్డులు క్షుణ్ణంగా పరిశీలించాలని అదనపు కలెక్టర్ విక్టర్ సూచించారు. మండలంలోని మెం గారం, నల్లమడుగు, పోతాయిపల్లి గ్రామాల్లో నిర్వహించిన భూభారతి డెస్క్ వర్క్ పనులు బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భూ సమస్యల పరిష్కారం కోసం నూతన చట్టం అమలులోకి తీసుకువచ్చినందున రికార్డులు పూర్తి స్థాయిలో పరిశీలించాలని సూచించారు. అనంతరం లింగంపేటలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రంలో ఇప్పటి వరకు తూకం వేసిన ధాన్యం, రైస్‌మిల్‌కు తరలించిన ధాన్యం వివరాలు, కొనుగోలు కేంద్రంలో కల్పించిన వసతుల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ధాన్యాన్ని త్వరగా తూకం వేయాలని సూచించారు. ఆయన వెంట సహకార సంఘం అధికారులు, రెవెన్యూ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## పవర్ ట్రాన్స్‌ఫార్మర్ ప్రారంభం

లింగంపేట, మే 7 : లింగంపేట మండలం బాణాపూర్ గ్రామంలోని 33/11కేవీ సబ్ స్టేషన్‌లో 5ఎంవీఏ పవర్ ట్రాన్స్‌ఫార్మర్‌ను విద్యుత్ శాఖ ఎస్ఈ శ్రావణ్‌కుమార్ బుధవారం ప్రారంభించారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగకుండా ఉండేందుకు రూ.కోటి విలువైన 5ఎంవీఏ పవర్ ట్రాన్స్‌ఫార్మర్ బిగించినట్లు తెలిపారు. కార్యక్రమంలో డీఈఈ విజయసారథి, ఏడీఈ మల్లేశం, ఏఈ అశోక్, లైన్ ఇన్‌స్పెక్టర్ కిష్టయ్య, మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షుడు విఠల్‌రెడ్డి, మాజీ సర్పంచ్ నర్సింహులు, ఏఎంసీ డైరెక్టర్ లక్ష్మీనారాయణ, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధుడి మృతదేహం లభ్యం

లింగంపేట(తాడ్వాయి), మే 7 : కూతురి ఇంటికి వచ్చి అదృశ్యమైన వృద్ధుడి మృతదేహం నందివాడ గ్రామ శివారులోని వ్యవసాయ పొలంలో లభ్యమైనట్లు తాడ్వాయి ఎస్సై రాజయ్య తెలిపారు. ఎస్సై తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. కామారెడ్డి మండలం లింగాపూర్ గ్రామానికి చెందిన గాండ్ల ఘన్‌సింగ్ గత నెల 14వ తేదీన తాడ్వాయి మండలంలోని ఎర్రపహాడ్ గ్రామంలో ఉన్న కూతురు వద్దకు వచ్చాడు. కూతురు ఇంటి నుంచి వెళ్లిన ఘన్‌సింగ్ తిరిగి రాకపోవడంతో 28వ తేదీన ఘన్‌సింగ్ భార్య సంగవ్వ ఫిర్యాదు మేరకు తాడ్వాయి పోలీసులు కేసు నమోదు చేశారు. బుధవారం ఉదయం నందివాడ గ్రామ శివారులోని వ్యవసాయ పొలంలో మృతదేహాన్ని గ్రామస్తులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలాన్ని సందర్శించిన పోలీసులు కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. కుటుంబ సభ్యులు మృతదేహం పరిశీలించి దుస్తుల ఆధారంగా ఘన్‌సింగ్‌గా గుర్తించారు. కొంత కాలం క్రితం ఘన్‌సింగ్ తలకు బలమైన గాయం కావడంతో మతిస్థిమితం కోల్పోయినట్లు వ్యవహరించేవాడని తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపడుతున్నట్లు ఎస్సై తెలిపారు.

**BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT NIZAMABAD**

ABR No. 18 of 2025

**Between:**

Jashu Chit Fund Pvt. Ltd.Kamareddy represented by its Branch Manager Mr.D.Krishna Hari .. Disputant

And

**B.Bhaskar and others** .. Opponents

**To**

**Opp.No.1** : B.Bhaskar S/o. Balaiah, aged about 46 years, Occ: Business, R/o.H.No.5-54/8, Vill: Bhoompalle, Mdl: Sadashiva Nagar, Dist: Kamareddy.

**Opp.No.2** : D.Bala Laxmi D/o. Balalah, aged about 39 years, Occ: Telugu Pandit, R/o.H.No.5-54/A, Vill: Bhoompalle, Mdl: Sadashiva Nagar, Dist: Kamareddy.

**Opp.No.3 :** K.Anand Kumar S/o. Bhoomaiah, aged about 36 years, Occ:Head Cashier-II, R/o.H.No.8-62, VBC Colony, Devanpalle, Kamareddy.

The Disputant has filed the dispute for recovery of amount and notices sent on your addresses are returned unserved. Whereas the dispute is posted for your appearance on 14.05.2025 at 11.00 A.M. You are called upon hereby to appear in person before the Hon'ble Deputy Registrar of Chits/Arbitrator, Nizamabad on the said date failure of which the dispute will be heard and decided exparte.

**// By Order of the Deputy Registrar of Chits/Arbitrator //**

**Sd/-**

Deputy Registrar of Chits/Arbitrator
Kavitha Complex, Nizamabad.

**BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT NIZAMABAD**

ABR No. 19 of 2025

**Between:**

Jashu Chit Fund Pvt. Ltd.Kamareddy represented by its Branch Manager Mr.D.Krishna Hari .. Disputant

And

**Mohd. Ershad Uddin and others** .. Opponents

**Opp.No.1 :** Mohd. Ershad Uddin S/o. Arifuddin, aged about 44 years, Occ: Business, R/o.H.No.12-9, VIII: Adloor Yellareddy, Mdl: Sadashiva Nagar, Dist:Kamareddy.

**Opp. No.3 :** G.Indranil Goud S/o. Bala Goud, aged about 44 years, Occ: Police Constable-1951, R/o.H.No.4-12, Po & Mdl: Lingampet, Dist: Kamareddy.

**Opp.No.4 :** G.Mallaiah S/o. Mallaiah, aged about 45 years, Occ: School Asst, R/o.H.No.11-70/1, Vill: Adloor Yellareddy, Mdl: Sadashiva Nagar, Dist: Kamareddy.

**Opp.No.5 :** P.Venkat Santosh Reddy S/o. Srinivas Reddy, aged about 49 years, Occ: Business, R/o.H.No.6-16, Vill: Adloor Yellareddy, Mdl: Sadashiva Nagar, Dist: Kamareddy.

**Opp. No.6 :** Mohd.Irfana Begum W/o. Mohd, Ershad Uddin, aged about 39 years, Occ: House Wife, R/o.H.No.12-9, Vill: Adloor Yellareddy, Mdl: Sadashiva Nagar, Dist: Kamareddy.

The Disputant has filed the dispute for recovery of amount and notices sent on your addresses are returned unserved. Whereas the dispute is posted for your appearance on 14.05.2025 at 11.00 A.M. You are called upon hereby to appear in person before the Hon'ble Deputy Registrar of Chits/Arbitrator, Nizamabad on the said date failure of which the dispute will be heard and decided exparte.

**// By Order of the Deputy Registrar of Chits/Arbitrator //**

**Sd/-**

Deputy Registrar of Chits / Arbitrator
Kavitha Complex, Nizamabad.

## తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

భిక్కనూరు, మే 7 : అకాల వర్షానికి తడిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ఆర్డీవో వీణ అధికారులను ఆదేశించారు. మండలంలోని పెద్దమల్లారెడ్డి గ్రామంలో కొనుగోలు కేంద్రాలను బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రైతులకు ఇబ్బందులు కలుగకుండా చూడాలని సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ శివప్రసాద్, విండో చైర్మన్ రాజాగౌడ్, జిల్లా సొసైటీ అధికారులు పాల్గొన్నారు.

## శిక్షణా కార్యక్రమం ప్రారంభం

భిక్కనూరు, మే 7 : మండల కేంద్రంలో జిల్లా మహిళా సాధికారిత కేంద్రం, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కలిసి నిర్వహిస్తున్న స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిణి ప్రమీల బుధవారం ప్రారంభించారు. స్కిల్ డెవలప్‌మెంట్ గురించి వివరించారు. కార్యక్రమంలో దోమకొండ సీడీపీవో రేష్మా, సూప ర్ వైజర్ మంగ, నవీన్, ఫరీద తదితరులు పాల్గొన్నారు.

## రెండు ఇండ్లలో చోరీ

రామారెడ్డి(గాంధారి), మే 7 : గాంధారి మండలం పోతంగల్‌లోని రెండు ఇండ్లల్లో చోరీ జరిగినట్లు గాంధారి ఎస్సై ఆంజనేయులు తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. గాంధారి మండలంలోని చిన్న పొతంగల్ గ్రామంలో వడ్ల రమేశ్ ఇంట్లో కుమ్మరి రోజా అద్దెకు ఉంటున్నది. మంగళవారం రోజా ఇంటికి తాళం వేసి అదే గ్రామంలో ఉంటున్న తన తల్లి దగ్గరకు పడుకోవడానికి వెళ్లింది. ఇంటి పక్కన కిరాయికి ఉంటున్న చాకలి శంకర్.. కుమ్మరి రోజాకు ఫోన్ చేసి ఇంటి తులుపులు తెరిచి ఉన్నాయని చెప్పాడు. వెంటనే ఆమె వచ్చి చూడగా ఏడున్నర మసాల బంగారం, 12 తులాల వెండి, కొంత నగదు గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లారని తెలిపింది. అలాగే అదే గ్రామానికి చెందిన కోర్రి గౌరవ్వ మంగళవారం రాత్రి బయట నిద్రిస్తున్నది. వర్షం రావడంతో ఇంటోకి వెళ్లింది. తలుపులు తెరిచి ఉండడంతో ఇంట్లోకి గుర్తు తెలియని వ్యక్తులు చొరబడి ఇంట్లో ఉన్న నగదు, 12 తులాల వెండి, మెడలో ఉన్న బంగారు గుండ్లను ఇద్దరు వ్యక్తులు వచ్చి కత్తితో బెదిరించి ఎత్తుకెళ్లిపోయారు. రోజా, గౌరవ్వల ఫిర్యాదుల మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. చోరీ జరిగిన ఇండ్లను సదాశివనగర్ సీఐ సంతోష్‌కుమార్ బుధవారం పరిశీలించాడు.

# కూలిన పోచారం పాఠశాల ప్రహరీ



కూలిపోయిన పోచారం ప్రాథమిక ఉన్నత పాఠశాల ప్రహరీ

ఎల్లారెడ్డి రూరల్(నాగిరెడ్డిపేట్), మే 7 : హైవే రోడ్డు పనులు ఆ పాఠశాలకు శాపంగా మారాయి. నాగిరెడ్డిపేట్ మండలం పోచారం ఎంపీయూపీఎస్ పాఠశాల ప్రహరీ మంగళవాం రాత్రి కురిసిన వర్షానికి కూలిపోయింది. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఉదయ్‌కిరణ్ తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. పోచారం మీదుగా కొనసాగుతున్న హైవే రోడ్డు పనుల్లో భాగంగా పాత రోడ్డు కంటే కొత్త రోడ్డు ఎత్తును పెంచారు. దానికి తగినట్లుగా సైడ్ డ్రైనేజీల నిర్మాణం చేస్తే ఎటువంటి ఇబ్బందులు ఉండేవికావు. మురికికాలువల నిర్మాణాన్ని సరిగ్గా పట్టించుకోక పోవడంతో నిలిచిన నీరు కాంపౌండ్ వాల్‌లోకి చేరి తడిసిపోయిన ప్రహరీ కూలిపోయిందన్నారు. పాఠశాల వరకు మాత్రమే మురికికాలువను నిర్మించారు. వర్షపునీరు నిండిపోయి పాఠశాలలోకి చేరింది. దీంతో కాంపౌండ్‌వాల్ కూలే పరిస్థితి వచ్చిందన్నారు. సంబంధిత అధికారులు ఇకనైనా స్పందించి పాఠశాల వద్ద నీరు నిలువకుండా డ్రైనేజీలు నిర్మించాలని ఆయన కోరారు.

**వర్షానికి కూలిన ఇల్లు..**

లింగంపేట, మే 7 : మండలంలోని ఓంటర్‌పల్లి తండాకు చెందిన బానోత్ శ్రీనివాస్ ఇల్లు పాక్షికంగా కూలిపోయినట్లు తండా వాసులు తెలిపారు. మంగళవారం రాత్రి ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం కురిసిన సమయంలో ఇల్లు పాక్షికంగా కూలిపోయినట్లు తెలిపారు. ఇల్లు కూలడంతో శ్రీనివాస్ నిరాశ్రయుడైనట్లు తెలిపారు. ప్రభుత్వం పరిహారం అందించి ఆదుకోవాలని తండా వాసులు కోరుతున్నారు.

## 'భూ సర్వే నిర్వహించొద్దు'

లింగంపేట, మే 7 : మెంగారం గ్రామ శివారులోని ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకునేందుకు లింగంపేట, ఐలాపూర్, కామారెడ్డి పట్టణాలకు చెందిన పలువురు దరఖాస్తు చేసుకున్నారని, వారు దరఖాస్తు చేసుకున్న సర్వే నంబర్లలో అధికారులు సర్వే నిర్వహించొద్దని గ్రామస్తులు రెవెన్యూ అధికారులకు సూచించారు. గ్రామ శివారులోని సర్వే నంబర్ 272లో సుమారు రెండు వందల ఎకరాల రెవెన్యూ భూమి ఉన్నట్లు తెలిపారు. సదరు భూమిలో గ్రామానికి చెందిన పలువురు రైతులు పంటలు సాగుచేస్తున్నట్లు చెప్పారు. సదరు భూమిలో పట్టాలు పొందడానికి గ్రామ సభలో దరఖాస్తులు చేసుకున్నట్లు తెలిపారు. 272లో ఉన్న భూమిని సర్వే నిర్వహించొద్దని గ్రామస్తులు ఆర్ఐ ప్రదీప్‌కుమార్‌కు సూచించారు. మెంగారం గ్రామ శివారులోని ప్రభుత్వ భూములను అయ్యపల్లి, అయ్యపల్లి తండాకు చెందిన వారికి సైతం పట్టాలు ఇవ్వరాదని అధికారులకు వివరించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు అధికారులకు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు చేసిన వారిలో గ్రామస్తులు సాయిలు, కొమ్ముల రమేశ్, బాలాగౌడ్, బాలసాయిలు, యాదగిరి, బాబు తదితరులు ఉన్నారు.

## డిస్ట్రిబ్యూటర్ కాలువ నిర్మాణ పనులు ప్రారంభం



ప్రారంభమైన సీసీ పనులు

బాన్సువాడ రూరల్, మే 7 : చివరి ఆయకట్టుకు సాగునీరు అందించేందుకు నిజాంసాగర్ ప్రధాన కాలువ డిస్ట్రిబ్యూటర్ల ఆధునీకరణ పనులు ప్రారంభమయ్యాయి. డిస్ట్రిబ్యూటర్ 10, 11, 19, 20 కాలువలను సీసీతో నిర్మించేందుక మట్టి తవ్వకం పనులు చేపడుతున్నారు. కాలువలో మట్టిని తవ్వి, సీసీతో బెడ్‌వేసి ఇరువైపులా సీసీతో సైడ్‌వాల్స్ నిర్మించే పనులు చేపడుతున్నారు. సీసీ కాలువల నిర్మాణంతో చివరి ఆయకట్టు రైతులకు పుష్కలంగా సాగునీరు అందనుంది. డిస్ట్రిబ్యూటరీ కాలువలను సీసీతో నిర్మించడంపై రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. సాగు నీటి సమస్య తీరనుందని పేర్కొంటున్నారు.

## కూలీల సంఖ్య పెంచాలి

నిజాంసాగర్, మే 7 : నిజాంసాగర్ మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో గంగాధర్ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శుల తో బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఉపాధి హామీ పథకంలో కూలీల సంఖ్య పెంచాలన్నారు. అన్ని పంచాయతీల కార్యదర్శులు పాల్గొన్నారు.

## గుండె పోటుతో ప్రధానోపాధ్యాయుడు మృతి



దరావత్ ఈశ్వర్

లింగంపేట, మే 7 : లింగంపేట మండలం బాణాపూర్ తండా ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దరావత్ ఈశ్వర్ (56) గుండెపోటుతో మృతి చెందినట్లు తండా వాసులు తెలిపారు. బాణాపూర్ తండాకు చెందిన ఈశ్వర్ తాడ్వాయి మండలం కరడ్‌పల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్నాడు. బాన్సువాడ మండలంలోని అంకోల్ తండాలో బంధువుల ఇంటికి వెళ్లినట్లు తండా వాసులు తెలిపారు. బుధవారం ఉదయం గుండెపోటు రావడంతో బాన్సువాడలోని ప్రైవేటు దవాఖానకు తరలించగా అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. ఈశ్వర్ అంత్యక్రియలు గురువారం తండాలో నిర్వహించనున్నట్లు తెలిపారు.

## 'వక్ఫ్ బిల్లును రద్దు చేయాలి'

బాన్సువాడ, మే 7 : బాన్సువాడలోని మీనా గార్డెన్‌లో ఇటీవల కేంద్ర ప్రభుత్వం ఆమోదించిన ఎండోమెంట్ చట్టంపై బుధవారం ముస్లిం మహిళల సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలిండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు మహిళా కన్వీనర్ జలీసా సుల్తానా మాట్లాడారు. వక్ఫ్ బిల్లును రద్దు చేసే వరకు దేశ వ్యాప్తంగా శాంతియుతంగా ఆందోళనలు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ముస్లిం పర్సనల్ లా, ఆలిండియా ముస్లిం బోర్డు కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు హాఫిజ్, లా బోర్డు సభ్యులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.